జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
శుక్రవారం 18,ఏప్రిల్ ,2025 www.prajajyothinews.com పేజీలు : 10



# బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి) :** బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం, పట్టణంలో గల బతుకమ్మ కుంటను జిల్లా కలెక్టర్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రూ. కోటి 50 లక్షలతో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ మేరకు బతుకమ్మ కుంట సుందరీకరణ నేపథ్యంలో గ్రిల్స్, కాలిబాట, గజిబోలు, లైటింగ్, వ్యాయామ పరికరాలు, చిన్నారుల ఆటస్థలం, ఆడుకునేందుకు పరికరాలు, చిన్న పార్కు ఏర్పాటుకు ప్రారంభించిన పనులను వేగవంతం చేసి, నెలరోజుల్లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే కుంట పూడికతీత పనులను కూడా త్వరగా పూర్తిచేయాలని సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, నీటి పారుదల శాఖ ఈఈ మంగీలాల్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు

## - ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్







**హసన్ పర్తి, ఏప్రిల్-17(ప్రజాజ్యోతి):**

హసన్ పర్తి మండల పరిధి లోని ఎర్రగట్టుగుట్ట బాలాజీ గార్డెన్స్ నందు హసన్ పర్తి మండల రైతులకు భూభారతి చట్టం పై రైతుల కోసం నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి పి ప్రావీణ్య తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ధరణి విషయమై ఒక మాటిచ్చారని, ధరణి స్థానంలో ఇచ్చిన మాట ప్రకారం రైతులు, ప్రజలకు ఉపయోగపడే నూతన చట్టం భూభారతిని తీసుకువచ్చారని అన్నారు. రైతులు, ప్రజల అభిప్రాయాలను తీసుకునే భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద హనుమకొండ జిల్లాలోని హసన్ పర్తి మండలంలో చేయడం సంతోషకరంగా ఉందన్నారు. భూమిని రైతులు, ప్రజలు ప్రాణప్రదంగా చూసుకుంటారని పేర్కొన్నారు. ధరణి పోర్టల్ తీసుకురావడంతో గ్రామాల్లో మనశ్శాంతి లేకుండా పోయిందన్నారు. రైతుల కంట కన్నీరు పెడితే రాష్ట్రానికి అరిష్టమంటారని అన్నారు. రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ చట్టం తీసుకువచ్చిందన్నారు. మీకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటానని చెప్పారు. భూ పంచాయతీలు చేయవద్దని హెచ్చరించినట్లు పేర్కొన్నారు. భూములకు సంబంధించిన అంశాలపై తనకు అవగాహన ఉందని, పలు సెక్షన్లు తెలుసునని అన్నారు. న్యాయంగా ఉన్న మీ సమస్యల పరిష్కారం కోసం నిలబడతానని అన్నారు...

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**హసన్ పర్తి, ఏప్రిల్-17(ప్రజాజ్యోతి):**
హసన్ పర్తి మండల పరిధిలోని జయగిరి గ్రామం లో మణికంఠ గ్రామేక్య ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహిస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కొని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని తెలిపారు.





# ప్రజల మధ్యకు కేసీఆర్

**- కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం..**
**- రజతోత్సవ సభను విజయవంతం చేయండి..**
**- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే ఓడితల సతీష్ కుమార్, ఎమ్మెల్సీ రవీందర్ రావు.**

**ఎల్కతుర్తి, ఏప్రిల్ 17 ,(ప్రజా జ్యోతి):**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని చింతలపల్లి వద్ద భారీ బహిరంగ సభ పనులను పరిశీలించిన కొప్పుల ఈశ్వర్, ఓడితల సతీష్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షలాదిమంది రాబోవు సభ కోసం అన్నిరకాల వసతులు ఏర్పాటు చేస్తున్నావ ని, పార్కింగ్ తాత్కాలిక అంబులెన్స్ సౌకర్యం 20 పడకల హాస్పిటల్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. 33 జిల్లాల ప్రజలు స్వచ్ఛందంగా సభకు రాబోతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వంశించిందని, మళ్ళీ మాకు కేసీఆర్ పాలన కావాలి .కేసిఆర్ ప్రభుత్వమే రావాలి .

వివరాలు 2లో

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**హసన్ పర్తి, ఏప్రిల్-17(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండల పరిధిలోని జయగిరి గ్రామం లో మణికంఠ గ్రామేక్య ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహిస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కొని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ పల్లె దయాకర్, హాసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి బండ రత్నకర్, గ్రామ జయగిరి పార్టీ అధ్యక్షుడు రామంచ ప్రభాకర్, మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మధ్యకు కేసిఆర్..

**ఎల్కతుర్తి, ఏప్రిల్ 17, (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని చింతలపల్లి వద్ద భారీ బహిరంగ సభ పనులను పరిశీలించిన కొప్పుల ఈశ్వర్, ఓడితల సతీష్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షలాదిమంది రాబోవు సభ కోసం అన్నిరకాల వసతులు ఏర్పాటు చేస్తున్నామని, పార్కింగ్ తాత్కాలిక అంబులెన్స్ సౌకర్యం 20 పడకల హాస్పిటల్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. 33 జిల్లాల ప్రజలు స్వచ్ఛందంగా సభకు రాబోతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వంశించిందని, మళ్ళీ మాకు కేసీఆర్ పాలన కావాలి .కేసిఆర్ ప్రభుత్వమే రావాలి . బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే మాకు న్యాయం అని ప్రజలు స్వచ్ఛందంగా బహిరంగ సభకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. సభకు సంబంధించి పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. సతీష్ కుమార్ మాట్లాడుతూ సభా పనులు వేగంగా జరుగుతున్నాయని, సభ కోసం వచ్చే కార్యకర్తలకు అన్ని రకాల సదుపాయాలు చేస్తున్నట్లు తెలిపారు. 10 లక్షల వాటర్ బాటిల్, 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు అందించేందుకు సిద్ధం చేస్తున్నామన్నారు. భూములు ఇచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్, మండల సీనియర్ నాయకులు తంగేడ మహేందర్, తంగేడ నగేష్, కడారి రాజు, గోల్లే మహేందర్, సూరంపల్లి పరశురాం, గుండేటి సతీష్ నేత, కొమ్మిడి మహిపాల్ రెడ్డి, జూపాక జడ్సన్, సాతూరి శంకర్, మదార్, ఈర కమలాకర్, కుర్ర సాంబమూర్తి గౌడ్, మదన్ మోహన్ రావు, వేముల శ్రీనివాస్, దుకిరే రాజేశ్వర్ రావు, శివాజీ, సతీష్, రాజేశ్వరరావు శ్రీకాంత్ యాదవ్, చిట్టి గౌడ్, కోరే రాజ్ కుమార్, ఉట్కూరి కార్తీక్ ,సుర సాంబరాజు, డెంగు రమేష్, తక్కలపల్లి వినయ్ రావు, ఎర్రబెల్లి దిలీప్ రావు, బొంకురి కార్తీక్ , భగవాన్, అనిల్, మురళి,తదితరులు పాల్గొన్నారు. 55

## సోనియా, రాహుల్ గాంధీపై ఉన్న కేసులు వెంటనే ఎత్తివేయాలి, జిఎస్ఆర్,



శాయంపేట ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి: నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ,లోకసభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నిరసనగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసులో బిజెపి రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ తప్పుడు కేసు నమోదు చేశారని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల అమలు, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదంతో కాంగ్రెస్, రాహుల్‌గాంధీకి వచ్చిన ప్రజాదరణ చూసి తట్టుకోలేకే ఈడీ చార్జిషీట్‌లో సోనియా, రాహుల్ పేర్లను మోదీ ప్రభుత్వం నమోదు చేయించి డైవర్షన్ పాలిట్రిక్స్‌కు పాల్పడుతోందని విమర్శించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌గాంధీల పేర్లను ఈడీ చార్జిషీట్‌లో నమోదు చేయడాన్ని నిరసిస్తూ మోదీకి వ్యతిరేకంగా నేతలు నినాదాలు చేశారు. బీజేపీ ఎన్ని కేసులు పెట్టినా తమ పోరాటం ఆగదని, కేంద్రంలో బీజేపీని గద్దెదించే వరకు రాహుల్ పోరాడుతూనే ఉంటారన్నారు. బీజేపీ కేసులకు కాంగ్రెస్ భయపడదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు భూ భారతి చట్టం పై అవగాహనా సదస్సు



హసన్ పర్తి, ఏప్రిల్-17(ప్రజాజ్యోతి):హసన్ పర్తి మండల పరిధి లోని ఎర్రగట్టుగుట్ట బాలాజీ గార్డెన్స్ నందు హసన్ పర్తి మండల రైతులకు భూభారతి చట్టం పై రైతుల కోసం నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి పి ప్రావీణ్య తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ధరణి విషయమై ఒక మాటిచ్చారని, ధరణి స్థానంలో ఇచ్చిన మాట ప్రకారం రైతులు, ప్రజలకు ఉపయోగపడే నూతన చట్టం భూభారతిని తీసుకువచ్చారని అన్నారు. రైతులు, ప్రజల అభిప్రాయాలను తీసుకునే భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద హనుమకొండ జిల్లాలోని హసన్ పర్తి మండలంలో చేయడం సంతోషకరంగా ఉందన్నారు. భూమిని రైతులు, ప్రజలు ప్రాణప్రదంగా చూసుకుంటారని పేర్కొన్నారు. ధరణి పోర్టల్ తీసుకురావడంతో గ్రామాల్లో మనశ్శాంతి లేకుండా పోయిందన్నారు. రైతుల కంట కన్నీరు పెడితే రాష్ట్రానికి అరిష్టమంటారని అన్నారు. రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ చట్టం తీసుకువచ్చిందన్నారు. మీకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటానని చెప్పారు. భూ పంచాయతీలు చేయవద్దని హెచ్చరించినట్లు పేర్కొన్నారు. భూములకు సంబంధించిన అంశాలపై తనకు అవగాహన ఉందని, పలు సెక్షన్లు తెలుసునని అన్నారు. న్యాయంగా ఉన్న మీ సమస్యల పరిష్కారం కోసం నిలబడతానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం భూ సమస్యలు పరిష్కార మవుతాయని అన్నారు. ఈ చట్టం ద్వారా సమస్యలు ఒక్క పైసా ఖర్చు లేకుండా నిజమైన రైతులకు, ప్రజలకు భూహక్కులు లభిస్తాయన్నారు.

కార్పొరేషన్ పరిధిలో విలీన గ్రామాలలో చాలా విలువైన భూములు ఉండడంతో భూసమస్యలు వస్తున్నాయని,వాటిని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. గవర్నమెంట్ భూములను కాపాడుతామని, చెరువులను ఆక్రమించినట్లయితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ చట్టం ద్వారా ఏవైనా న్యాయపరమైన సమస్యలు తలెత్తినప్పుడు కమిషన్ ఏర్పాటు చేస్తారని, తద్వారా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని అన్నారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ అడిషనల్ కలెక్టర్ శ్రీ వెంకట్ రెడ్డి ఆర్డీవో రమేష్ రాథోడ్, ఎమ్మార్వో ప్రసాద్, ఎంపీడీవో కర్ణాకర్ రెడ్డి ఏవో అనురాధ, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, హసన్ పర్తి, పెగడపల్లి , వంగపహాడ్ సొసైటీల చైర్మన్లు జిల్లా ఉదయ రెడ్డి, చల్లా గోపాల్ రెడ్డి, మెరుగు రాజేష్ గౌడ్, ఆత్మకూర్ మార్కెట్ డైరెక్టర్లు రాజీవ్ గాంధీ, రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్రెడ్డి మహిళా అధ్యక్షురాలు జోరిక పూల, మండల గ్రామస్థాయి నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం రైతుల పాలిట వరం



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 17 :** భూ భారతి చట్టం రైతుల పాలిట వరమని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. గురువారం ఘనపురం మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం 2025 అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అవగాహన సదస్సు ప్రారంభానికి ముందు భూభారతి నూతన చట్టంపై రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రైతుల భూములకు పట్టాలు, భూమి హక్కులు లేక రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని భూ భారతి చట్టం ద్వారా అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం చేసి రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. భూ వివాదాల పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చట్టాన్ని తెస్తామని తెలిపిన విధంగా వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేసి భూ భారతి చట్టాన్ని తెచ్చినట్లు స్పష్టం చేశారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా భూములపై రైతులకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ పటిష్టమైన నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చినట్లు ఆయన వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూ భారతి చట్టంపై ప్రజలు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 4 జిల్లాలలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిందని, మే మాసం నుండి మన జిల్లాలో కూడా ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టి ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకుంటామని అన్నారు. సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకుని చట్టంలో జత చేసేందుకు ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని అన్నారు. ధరణి పోర్టల్ వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతులకు పంట రుణాలు రాక అమ్మకానికి అవకాశం లేక ఎంతో వేదన అనుభవించారని ఆయన పేర్కొన్నారు. సింగరేణి, జన్కో ఏర్పాటులో భూములు కోల్పోయిన నిర్వాసిత ప్రజలు పరిహారం రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దరణిలో అనేక అవినీతి అక్రమాలు జరిగాయని అందుకే ధరణిని స్వస్తి చెప్పి కర్షకులకు అండగా నిలిచేందుకు రాష్ట్రప్రభుత్వం 12 నెలలు సుదీర్ఘంగా చర్చించి పటిష్టమైనటువంటి చట్టాన్ని తీసుకొచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ చట్టం ద్వారా వచ్చిన హక్కులు వంద సంవత్సరాలు అయినా ఎవరూ మార్చడానికి ఆవకాశం లేకుండా పటిష్టంగా తయారు చేసినట్లు ఆయన వివరించారు. భూపాలపల్లి జిల్లాలో 10,900 ఎకరాలకు పట్టాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఈ చట్టం ద్వారా వారందరి సమస్య తీరుతుందని ఆయన తెలిపారు. ధరణి ద్వారా దళారులు భూములను అన్యాక్రాంతం చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే దరణిని బంగాళాఖాతంలో కలిపి రైతులకు అనుకూలమైనటువంటి చట్టాన్ని తీసుకొస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని, ప్రకటించిన ప్రకారం నూతన చట్టాన్ని తెచ్చినట్లు ఆయన తెలిపారు. రైతులకు అండదండలు ఉండే విధంగా అవినీతి రహిత చట్టాన్ని తీసుకొచ్చామని ఆయన తెలిపారు. ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలిచ్చి బ్యాంకు రుణాలు, భూ హక్కులు కల్పిస్తామని స్పష్టంచేశారు. 12 సంవత్సరాలు రికార్డుల ఆధారంగా చుట్టుపక్క రైతులను విచారించి పట్టా రైతు బీమా కల్పిస్తామని చెప్పారు. దళారీలకు, పైరవీకారులకు అవకాశం లేకుండా ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. భారత దేశంలో ఎక్కడా లేనివిధంగా ఈ నూతన చట్టాన్ని తీసుకొచ్చినట్లు ఆయన వివరించారు. మనందరం రైతు బిడ్డలమని రైతు కుటుంబాలనుంచి వచ్చిన వాళ్ళమేనని, రైతే దేశానికి వెన్ను ముఖ అని మనందరం రైతులకి అండగా నిలిచి వాళ్లకు న్యాయం చేద్దామని ఆయన సూచించారు.

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ భూభారతి చట్టంపై ప్రతి ఒక్కరు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. భూ మాత చట్టం ఈ నెల 14వ తేదీన డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రారంభించినట్లు తెలిపారు. భూమాత చట్టం ద్వారా ప్రజలకు వేగంగా సేవలందించేందుకు ఈ ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో దాదాపు 70 నుండి 80 శాతం సమస్యలు భూములకు సంబంధించినవే వస్తున్నాయని అన్నారు. అట్టి దీర్ఘకాలిక సమస్యలను సివిల్ కోర్టు ద్వారా మాత్రమే పరిష్కరించాల్సి ఉన్నందున పరిష్కరించలేకపోయామని భూ భారతి చట్టం ద్వారా ఇప్పుడు పరిష్కరించడానికి అవకాశం కలిగిందని తెలిపారు. ధరణిలో అప్పీలు చేయడానికి అవకాశం లేదని, కేవలం సివిల్ కోర్టు ద్వారా మాత్రమే పరిష్కరించడానికి అవకాశం ఉందని, ఈ నూతన చట్టం ద్వారా వచ్చే పిర్యాదు ఆధారంగా ఆర్డిఓ, కలెక్టర్ ల్యాండ్ ట్రిబ్యునల్ ద్వారా పరిష్కరించడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఏ విధంగా అయితే ఆధార్ కార్డు ఉందో భూములకు ప్రభుత్వం భూదార్ కార్డు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఉచిత న్యాయ సేవలు కూడా ఈ చట్టం ద్వారా అందించేందుకు అవకాశం కల్పించారని స్పష్టం చేశారు. పెండింగ్ సమస్యలకు ఈ చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రతి మండలంలో జరుగుతున్న అవగాహన సదస్సుల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని చట్టంపై సమగ్ర అవగాహన రావాలని ఆయన సూచించారు. ఈ చట్టం ద్వారా జరుచేయనున్న పాసు బుక్కులో భూ మ్యాపి కూడా ఉంటుందని తెలిపారు. ఈ యొక్క అవగాహన సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్, సింగిల్ రెండో చైర్మన్లు కుమార్ యాదవ్, సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నవ వధూవరులను ఆశీర్వాదం



**కొడకండ్ల రూరల్, ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి):** మండలంలోని నిలిబండ తండా గ్రామ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ధరావత్ కిష్టు కుమారుడు వివాహ రిసెప్షన్ విందుకు గురువారం పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్చార్జి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు,స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య ఎంపీడీవో కిషన్



**రాయపర్తి ఏప్రిల్, 17(ప్రజాజ్యోతి):** ఎంపీపీ ఎస్ రాయపర్తి పాఠశాలలో బడిబాట గ్రామ కార్యక్రమం ను రాయపర్తి ఎంపీడీవో కిషన్ రాయపర్తి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎంపీపీ ఎస్ రాయపర్తి ప్రధానోపాధ్యాయులు సతీష్ ఆధ్వర్యంలో గురువారం బడిబాట కార్యక్రమం 2025 26 సంవత్సరానికి గాను బ్యానర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఎంపిడిఓ కిషన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని సుశిక్షితు లైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారని బడిబాట కార్యక్రమంలో ఆవాస ప్రాంతంలోని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తెలియజేయడం జరిగింది కాంప్లెక్స్ హెచ్ఎం మాట్లాడుతూ గురుకుల సీటు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ బడిబాట కార్యక్రమంలో పిల్లలను చేర్పించాలని తెలపడం జరిగింది. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ మాట్లాడు తూ 8 మంది విద్యార్థులు గురుకుల సీటు సాధించడం జరిగింది అని ఈ సీటు సాధించడంలో మా పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని తెలియజేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య రుచికరమైన భోజనం ఉచిత పార్టీ పుస్తకాల పంపిణీ ఉచిత వర్క్ బుక్స్ విశాలమైన ఆటస్థలం వి శాలమైన తరగతి గదులు ప్రతినెల తల్లిదండ్రుల సమావేశం నిర్వహణ పిల్లల ప్రగతి పై సమగ్ర సమీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.

## బస్సు సౌకర్యం కల్పించాలి

**- రోడ్డు సౌకర్యాలు బాగున్నాయి - బస్సు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న జనాలు**

**- సంగెం రమేష్, ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా కార్యదర్శి**



**చెన్నారావుపేట ఏప్రిల్, 17(ప్రజాజ్యోతి):** చెన్నారావుపేట మండలం లోని ఎల్లాయగూడెం పాపయ్యపేట బోజెర్వు పరిసర ప్రాంతాలలో ఉన్న తండాలకు బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవు తా యి, గతం లో నర్సంపేట నుండి నాగారం వరకు బస్సు నడిపేవారు తరువాత రోడ్లు బాగా లేవని ఆర్టీసీ వారు బస్సు సౌకర్యం నిలిపివేశారు కానీ ఇప్పుడు రోడ్లు బాగా వున్నాయి కాబట్టి మళ్ళీ బస్సు సౌకర్యం కల్పించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటి ఎన్ హె హెచ్ ఆర్ సి జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్ ప్రభుత్వాన్ని ఆర్టీసీ అధికారులను కోరారు.

## తొర్రూర్ వయా అన్నారం హైద్రాబాద్ బస్సు ను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలి

**-తొర్రూర్ డిపో మేనేజర్ పద్మావతి**



**పర్వతగిరి, ఏప్రిల్ , 17(ప్రజాజ్యోతి):** పర్వతగిరి, వర్ధన్నపేట మండలల కొన్ని గ్రామాల ప్రజల సౌకర్యార్థం తొర్రూర్ అన్నారం నుండి వర్ధన్నపేట మీదుగా వెళ్లే బస్సు ను ప్రముఖ యాత్ర స్థలం అన్నారం, రాపూరు, కొత్తూరు, ల్యాబర్తి, వర్ధన్నపేట, నందనం, జాఫర్ గడ్ నుండి హైద్రాబాద్ కు నడుపుతున్నట్లు తెలిపారు. ఈ బస్సు తొర్రూర్ బస్ స్టాండ్ నుండి మధ్యాహ్నం 12. 30 కు బయలు దేరి అన్నారం కు 1. 00 గంటలకు హైద్రాబాద్ కు సాయంత్రం 7. 00గంటలకు నైట్ హాల్ట్ అయి. తెల్లారి ఉదయం 5. 00 కు బయలు దేరి ఇదే రూట్ లొ 12.00 కు తొర్రూర్ చేరుకుంటుందని తరుణ్ డిపో మేనేజర్ పద్మావతి తెలిపారు. ఈ రూట్ లొ ప్రయాణికులు అధికంగా ప్రయాణం చేసి రూట్ ను కాపాడు కోవాలని కోరారు. వర్ధన్నపేట నుండి నెక్కొండ, నర్సంపేట వెళ్లే ప్రయాణికులు రాపూరు లొ దిగి తొరూర్ నుండి అన్నారం రాపూరు మీదుగా వెళ్లే నర్సంపేట బస్సు లొ వెళ్ళవచ్చు అని అన్నారు. ఆ రూట్ లొ ప్రతి 20 నిముషాలకు ఒక బస్సు నడుస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా తొర్రూర్ డిపో మేనేజర్ పద్మావతి కి పర్వతగిరి, వర్ధన్నపేట మండలాల నుండి వెళ్లే ఆయా గ్రామాల ప్రజలు ధన్యవాదములు తెలియజేసారు.

## అకాల వర్షం తో నష్టపోయిన వరి మొక్కజొన్న మిర్చి

**-పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి**

**-బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్**



**ఏప్రిల్ , 17(ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో మంగళవారం రోజున అర్ధరాత్రి అకాల వర్షం వడగళ్ల వానకు కోతకు వచ్చిన వరి పంట, మొక్కజొన్న,మిర్చి పంటలకు తీవ్ర నష్టం జరిగిందని బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ సంగీ రవి,జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతిగౌడ్ అన్నారు. వారు టేకుమట్లమండల లోని దుబ్యాల గ్రామాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి నారు ఆరుగాలం కష్టించిన రైతులు పెట్టిన పెట్టుబడి వస్తదో రాదో అనే ఆందోళనతో ఒకపక్కఉంటే మార్కెట్ కు వెళ్లే సమయంలో వడగళ్ల వాన మిగిల్చిన దుఃఖం వర్ణనాతీతంగా ఉందని అన్నారు. పంటలు నష్టపోయిన స్థానిక రైతులు ఆరుముళ్ళ సమ్మయ్య,కొలు రైతు సంగి మల్లయ్య, శనిగారపు సారయ్య, గసిగంటి రమేష్,సంగి కొమురయ్య,సంగీ సురేష్ లతో కలిసి పరిశీలించినారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను కష్టకాలంలో ఆదుకోవాల్సిన అవసరం ఉన్నది అని "ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం నిలబడదని"అన్నారు. స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు,వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అకాల వర్షం వడగళ్ల వానకు నష్టపోయిన రైతులను పూర్తిస్థాయిలో ఆదుకోవాల్సిన అవసరం ఉన్నదని లేనియెడల నష్టపోయిన రైతులతో కలిసి పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముట్టడి చేస్తామని తెలిపారు. బీఎస్పీ మండల అధ్యక్షులు సంగి రవివర్మ మండల నాయకులు రైతులుపాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షోత్సవాలు

**-వెయ్యిరోజుల ప్రాముఖ్యతపై బాలింతలకు అవగాహన కల్పించిన ఝాన్సీ**



**కొడకండ్ల రూరల్ ,ఏప్రిల్ , 7 (ప్రజాజ్యోతి):** గర్భిణీలు పోషకాహారం తీసుకోవడంతో పాటు ప్రతీ నెల ఆరోగ్య పరీక్షలు చేయించుకో వాలని, తద్వారా ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మ ఇవ్వొచ్చని ఐసీడీఎస్ సూపర్వైజర్ ఝాన్సీ అన్నారు. కొడకండ్ల మండలంలోని రామన్నగూడెం సెక్టార్ లోని అంగన్‌వాడీ సెంటర్‌లో గురువారం పోషణ పక్షంలో భాగ ంగా వెయ్యి రోజుల ప్రాముఖ్యతను తల్లులకు వివరించారు. ఝాన్సీ మాట్లాడుతూ ఈ 22వ తేదీ వరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షోత్సవాలు నిర్వహించడం జరుగుతుంద న్నారు. అందులో భాగంగానే గురువారం మొదటి రోజు గర్భిణీల బరువు, ఎత్తు చూసినట్లు చెప్పారు. వెయ్యి రోజులు అంటే ఒక స్త్రీ గర్భం దాల్చినప్పటి నుండి బిడ్డకు రెండు సంవత్సరాలు పూర్తయ్యేంత వరకు ఉన్న సమయాన్ని వెయ్యి రోజులు అంటారన్నారు. ఈ వెయ్యి రోజుల్లో గర్భిణీ సరైన పోషకాహారం తీసుకుని, పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు పట్టించడం, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే పట్టడం ఆరోగ్యకరమన్నారు. ఆరు నెలలు నిండిన తర్వాత తల్లిపాలను కొనసాగిస్తూ అనుబంధ పోషకాహారం మొదలుపెట్టాలన్నారు. వయసుకు తగ్గ ఆహారం పెడుతూ శిశువుకు రెండు సంవత్సరాలు పూర్తయ్యేంత వరకు ఎటువంటి అనారోగ్యాలు దరిచేరకుండా తల్లులు చూసుకోవడంపై అవగాహన కల్పించారు. గ్రామ కార్యదర్శి ,అంగన్వాడీ టీచర్ శోభ,మల్లికా, విమల తో పాటు గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## సారే రావాలి అంటున్నారు పర్వతగిరి మండలంలా.. మళ్లీ కారే గెలవాలంటున్నారు తెలంగాణ జిల్లాలల్లా.

**-కేసీఆర్ రే తెలంగాణకు శ్రీరామరక్ష..!**

**-పర్వతగిరి మండల బిఆర్ఎస్ పార్టీ సత్తా చూపిద్దాం..**



**పర్వతగిరి,ఏప్రిల్ , 17(ప్రజాజ్యోతి):** వర్ధన్నపేట నియోజకవర్గంలోని పర్వతగిరి మండలం లో దౌలత్ నగర్, పర్వతగిరి, కల్లెడ, అన్నారం ఎంఏ టీసీ పరిధిలోని గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో మాజీ వైస్ ఎంపీపీ, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. మాజీ కార్పొరేటర్ చింతల యాదగిరి మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభనుకెసిఆర్ పండుగలానిర్వహించబోతున్నారని, ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి తెలిపారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం పాలన ఎలా ఉందో ప్రజల్లో చర్చ నడుస్తుందని తెలిపారు. పార్టీ రజతోత్సవం సందర్భ ంగా ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగరవేయాలని తెలిపారు. గ్రామ పంచాయతీ రాజ్ వ్యవస్థ పూర్తిగా పడకేసిందని,మనం ఉన్నప్పుడు పచ్చగా కళకళలాడిన పల్లె ప్రకృతి వనం ఇప్పుడు ఎండిపోయాయి అన్నారు. పల్లె ప్రకృతి వనాలు నరికేసిన పట్టించుకునే నాథుడు లేదని అన్నారు. పర్వతగిరి సొసైటీ అధ్యక్షులు యం. మనోజ్ కుమార్ మాట్లాడుతూకళ్యాణ లక్ష్మీ పథకం కింద మనం చీరతో పాటు లక్ష చెక్కు ఇచ్చే వాళ్ళంమని అన్నారు. అధికారంలోకి రావడం కోసం దళితులకు ,రైతులకు మాయమాటలు చెప్పిరని, పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి మీద ప్రణాళిక లేదని,పారిశుధ్యం మీద శ్రద్ధ లేదని అన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరుపుదాం అనే ఆరాటమే తప్పితే అభివృద్ధి మీద దృష్టి లేదని,రైతు బంధు లేదు,రుణమాఫీ లేదు పూర్తిగా అమలు కాలేదని ఒకప్పుడు సక్రమంగా వచ్చిన రైతుబంధు ఇప్పుడు ఎందుకు రావడం లేదని, అన్నారు. ఇది వాయిదాల ప్రభుత్వం తప్పా అభివృద్ధి చేసే ప్రభుత్వం కాదని అన్నారు. ప్రజలు, రైతులు రైతు కూలీలు ఇలా అన్ని వర్గాల్లో ఈ ప్రభుత్వం మీద వ్యతిరేకత వచ్చిందని ,తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది కేసీఆర్ కేటీఆర్ మాత్రమే తెలిపారు. మాజీ వైస్ ఎంపీపీ, అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతు మన నియోజక వర్గం ఇంచార్జి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో మన పర్వతగిరి మండలం నుండి భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలను తరలించి రజతో త్సవ సభను విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పంతులు, చింతపట్ల సోమేశ్వర్ రావు, శ్రీనివాస్, ఎర్పుల శ్రీనివాస్, ఆమడ గాని రాజు యాదవ్, మాదుగుల రాజు, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు షబ్బీర్,చింతల శ్రీనివాస్, బూర శ్యామ్, కొల్లూరి వెంకటేశ్వర్లు, పిండి వెంకటేశ్వర్లు, మట్టపల్లి మాధవరావు, జనార్ధన్ రెడ్డి, వెంకట్ రాజు, జంగిలి యాకయ్య, నరేష్, చిరుత విజయ్, బోట్ల కిష్టయ్య, బోట్ల భాస్కర్, సంతోష్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

**-సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ**



**మరిపెడ,ఏప్రిల్ , 17(ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు వ్యాపారులకు అమ్మకుండా కనీస మద్దతు ధర బోనస్ లభించే విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఐకెపి ప్యాక్స్ సెంటర్ల ద్వారా కొనుగోలు కేంద్రాలని ఏర్పాటు చేసింది. మరిపెడ మండలంలోని అన్ని గ్రామాలలో ఐకెపి ప్యాక్స్ సెంటర్లు ఏర్పాటు చేసి కొనుగోలు ప్రారంభించడం జరుగుతుంది. నీలికుర్తి గ్రామంలో ప్యాక్స్ సెంటర్ ఏర్పాటుచేసి ఇక్కడ ఉన్నటువంటి 2500 మంది వరి ధాన్యం పండించే రైతుకు కనీస మద్దతు ద్వారా బోనస్ లభించే విధంగా ప్రజా ప్రతినిధులు అధికారులు తక్షణమే నీలి కుర్తి గ్రామంలో ఫ్యాక్ సెంటర్ ఏర్పాటు చేసి కొనుగోలు ప్రారంభించాలని తహసిల్దార్ కు డిమాండ్లతో కూడిన వినపత్రాన్ని అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా నీలి కుర్తి గ్రామంలో ప్యాక్ సెంటర్ ద్వారా ధాన్యం కొనుగో లు జరిగింది గత రబీ కాలంలో ప్యాక్ సెంటర్ కొనుగోలు వ్యాపారులు దళా రులు ప్రమేయాన్ని అరికట్టాలని నీరుకుర్తి గ్రామస్తుల ఆందోళనలు చేసిన విషయం తెలిసిందే దానిని సాకుగా చూసుకొని అధికారులు ప్రజాప్రతినిధులు అక్కడ సెంటర్ ని ఎత్తివేయడం వలన రైతులు కనీస మద్దతు ధర బోనస్ ను పొందలేక పోతున్నారు కాబట్టి సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు తక్షణమే ఫ్యాక్స్ సెంటర్ ని ఏర్పాటు చేయాలని వినపత్రాన్ని సమర్పించడం జరిగిం ది. ఎండి అబ్దుల్ రషీద్,యాకన్న, అంజి,వస్త్రం తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు ప్రజా సమస్యలను. ఖచ్చితంగా పరిష్కరిస్తాం

**-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రతినిధి బృందం హామీ**



**తొర్రూరు, ఏప్రిల్ , 17(ప్రజాజ్యోతి):** తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని పలు సమస్యల పరిష్కారం కోసం ",తొర్రూరు ప్రాంత ప్రజా సమస్యల పరిష్కార పోరాట వేదిక" ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా నిరాహార దీక్షలు, తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లోని ,ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందర, అమరవీరుల స్తూపం దగ్గర రిలే నిరాహార దీక్షలు కొనసాగుతూ ఉన్న విషయం తెలుసుకొని, పాలకుర్తి శాసనసభ్యురాలు తన ప్రతినిధి బృందాన్ని పంపి, నిరాహార దీక్షలను విరమింప చేయడం జరిగింది. ఈ బృందం ల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్, తొర్రూరు మున్సిపల్ మాజీ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి ,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ తదితరులు వచ్చి, నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి, దీక్షలో కూర్చున్న వామపక్ష నాయకులను, కార్యకర్తలను నిమ్మరసం ఇచ్చి నిరాహార దీక్ష విరమింప జేశారు. ఈ సందర్భ గా మాట్లాడుతూ గత పది సంవత్సరాల అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ తోరూరు ప్రాంత సమస్యలను నిర్లక్ష్యం చేసి తొర్రూరు అభివృద్ధిని కుంటుపరిచిందని చెబుతూ శ్రీమతి మామిడాల ఎస్ఎస్సి రెడ్డి ఎమ్మెల్యే తొర్రూరు పట్టణంలో వంద పడకల ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తప్పకుండా నిర్మిస్తామని ,ఏటీవో కార్యాలయాన్ని కూడా తప్పకుండా తీసుకొని వచ్చి తొర్రూర్ లో కార్యాలయం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా జిల్లాకు మంజూరైన సబ్ రిజిస్టార్ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి సహకారంతో తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లోనే ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోకు , సిపిఐ నాయకులు ఓమ బిక్షపతి, సిపిఐఎంఎల్ మాస్ లైన్ నాయకులు ముంజంపల్లి వీరన్న, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ఉడుగుల లింగన్న, ఆలకుంట్ల సాయిలు,సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ సిపిఎం మండల కార్యదర్శి ఎండి యాకుబ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వామపక్షా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలుపుతూ సాధ్యమైనంత త్వరలో ఈ పనులను పూర్తిచేయాలని ముఖ్యంగా యుద్ధ ప్రాతిపదిక మీద రహదారికి రెండువైపులా డ్రైనేజీ వరకు వర్షాకాలం ప్రారంభం కాక ముందే ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మిగతా పనులను కూడా త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలు ప్రజాసంఘాల నాయకులు కొమ్మనబోయిన యాకయ్య, జమ్ముల శ్రీను, కిరణ్, చింతా నవీన్, ధరావత్ యాకన్న, వల్లపు సాయిలు, సంపత్ ను పాల్గొన్నారు. ఈ రిలే దీక్షలకు మద్దతుగా,, గిరిజన సంఘం నాయకులు సురేష్ బాబు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు ముదసాని వెంకటేశ్వర్లు డివిజన్ అధ్యక్షులు ఏ వెంకన్న, కార్యదర్శి సుధాకర్ రాష్ట్ర నాయకులు అల్లాబాబు, తదితరులు పాల్గొనీ రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**రఘునాథపల్లి, ఏప్రిల్ , 17(ప్రజాజ్యోతి):** మండలంలోని లక్ష్మి తండా, ఇబ్రహీంపూర్ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. అనంతరం ఇబ్రహీంపూర్ లో ఎంపీ నిధులతో నిర్మించిన మహిళా భవనాన్ని, లక్ష్మి తండాలో 2 కోట్ల 80లక్షలతో నిర్మించిన బీటి రోడ్డు ను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులకు మద్దతు ధర అందించాలి, మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు 500బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు.రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, 500 రు,,బోనస్ అందిసున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని అన్నారు. అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కోని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. తేమ 17శాతం ఉండాలని, బస్తా 41కేజీలు మాత్రమే తూకం వేయాలని ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు. ఇబ్రహీంపురం గ్రామ ప్రజలు వాటర్ ప్లాంట్ సౌకర్యం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే 15 రోజులలో ఇబ్రహీంపూర్ గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తానని, వాటర్ ప్లాంట్ నిర్వహణ మహిళా సంఘాలు చూసుకోవాలని సూచించారు. నిడిగొండ నుండి ఖిలషాపూర్ వరకు 6కోట్లతో రోడ్డు మంజూరు అయిందని టెండర్ కూడా అయిపోయింది త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయాని తెలిపారు. 5 లక్షలతో సిసి రోడ్డు మంజూరు చేస్తానని, అలాగే మరో 15 రోజులలో ఇందిరమ్మ ఇళ్లకు మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీ భవనం, పీఆర్ రోడ్డుకు వచ్చే ఏడాది మంజూరు ఇస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు , శివ రాజ్ యాదవ్, లింగాల జగదీష్ చంద్ర రెడ్డి,బోనసి క్రాంతి కుమార్,పి ఎస్ సి ఎస్ చేర్మెన్ గంగిడి నరసింహారెడ్డి,జనగామ ఆర్డివో, తహసీల్దార్, వ్యవసాయ శాఖ అధికారులు, ముప్పిడి శ్రీధర్, మాజీ ఎంపీటీసీలు అల్లిబిల్లి కృష్ణ,నాయకులు ఎండి బాష్మియా, మంద రమేష్, లోనే శ్రవణ్ కుమార్, మినుముల వెంకట్ రెడ్డి, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్ లు మహిళా సంఘాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# వివాహం ఆలస్యమవుతోందని ఆత్మహత్య చేసుకున్న కుటుంబానికి పరామర్శ



**కొడకండ్ల రూరల్ ,ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):** వివాహం ఆలస్యమవుతోందని ఆత్మహత్య చేసుకున్న యువతి కుటుంబ సభ్యులను పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి బుధవారం రాత్రి పరమర్శించారు జనగామ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న గుగులోతు నీలా (26) గత రెండు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ విషాద ఘటనపై స్పందించిన స్థానిక ఎమ్మెల్యే యువతిని కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చుతూ, యువతుల జీవితాల్లోని ఒత్తిడులు, అజ్ఞానం అప్రమత్తత పెను సమస్యలుగా మారుతు యువత ఆత్మహత్య లకు పాల్పడుతున్నారని ఆమె ఆవేదన చెందారు ."ఇలాంటి సంఘటనలతో బాధిత కుటుంబ సభ్యుల హృదయాన్ని కలిచివేస్తున్నాయి. ఆమె అన్నారు ఒక్క వివాహం కావడం లేదని జీవితాన్ని కోల్పోతే కుటుంబం లో ఎంతటి విషాదకరం ఉంటుందో బాధిత కుటుంబాలను చూస్తే అర్థం అవుతుందన్నారు. మన యువత మానసిక ధైర్యం ఇచ్చే సమాజంలో భాగస్వామ్యం కావాలన్నారు అందుకు ప్రతి ఒక్కరూ తల్లి దండ్రులు, పెద్దలు ఈ అంశాల్లో చైతన్యం కలిగి ఉండాలిఎమ్మెల్యే అన్నారు. నీల తనకు కూడ మహిళా గన్ మెన్ గా రావాలనుకుందని అయితే ఇంతలోనే ప్రాణం తీసుకోవడం తననేంతో కలిచివేసిందన్నారు. వ్యక్తిగత సహాయన్నదించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ ఘటనపై ఎమ్మెల్యే చూపిన మానవత్వం పట్ల గిరిజన పెద్దలు అభినందనలు తెలిపారు.

# భూ భారతిపై అవగాహన సదస్సు

**-వెంకటాపురం తహాశీల్దార్ లక్ష్మీరాజయ్య**



**వెంకటాపురం ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టంపై ఈనెల 22న అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ లక్ష్మీరాజయ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వెంకటాపురం మండ లంలోని పాత్రపురం రైతు వేదిక వద్ద ఉదయం 10 గంటలకు భూ భారత్ పై అవగాహన కార్యక్రమం ఉంటుందని,మండలంలోని రైతులందరూ సకాలంలో హాజరుకావాలని కోరారు.

# అగ్నిమాపక శాఖ 4, వ రోజు వారోత్సవాలు

**వర్ధన్నపేట ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):** అగ్నిమాపక శాఖ వారోత్సవాల సందర్భంగా నాలుగవ రోజు జిల్లా శాఖ ఆదేశాల మేరకు వర్ధన్నపేట, రాయపర్తి మండల లలో అగ్ని ప్రమాదాలపై విస్తృత ప్రచారం అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. కొండూరు గ్రామపంచాయతీ సమీపంలో గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా నివారించాలి ప్రమాదం నుండి ఎలా బయటపడాలి ప్రజలకు కొన్ని మెళుకువలు అగ్నిమాపక శాఖ అధికారులు తెలియజేశారు. ప్రమాదవశాత్తు బావిలో పడినప్పుడు, భూ ప్రకంపనలు వచ్చినప్పుడు, లేదా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగినప్పుడు, లేదా గ్యాస్ వల్ల ప్రమాదం జరిగినప్పుడు , వ్యవసాయ క్షేత్రాలపై అగ్ని ప్రమాదం జరిగినప్పుడు, వాటినుండి ఎలా బయటపడాలి ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించారు. ప్రమాదం జరిగిన వెను వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం ఇచ్చి, ప్రజలు మాకు సహకరించి మా యొక్క సహకారం ప్రజలు వినియోగించుకోవాల్సిందిగా అగ్నిమాపక శాఖ అధికారులు కోరారు. జయపాల్ రెడ్డి, రవీందర్, దేవేందర్ రెడ్డి, అజ్మీర్ పాషా , గోపాల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## ఆరోగ్యసమస్యలతో వ్యక్తి ఆత్మహత్య



**టేకుమట్ల ఏప్రిల్ , 17(ప్రజాజ్యోతి):**
టేకుమట్లమండలంలోని రామకృష్ణాపూర్(వి) గ్రామానికి చెందిన పెండెం సదానందం(51) అనే వ్యక్తి ఆరోగ్య సమస్యలతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు,టేకుమట్ల ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు. ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం రామకృష్ణాపూర్(వి) గ్రామానికి చెందిన పెండెం సదానందం బుధవారం రాత్రి కుటుంబ సభ్యులందరూ ఇంట్లో పడుకుని ఉండగా, సదానందం ఒక్కడే ఆరు బయట పడుకున్నాడని, గురువారం ఉదయం తెల్లవారుజామున సుమారు ఐదు గంటలకు కుటుంబ సభ్యులు నిద్ర లేచి చూసే-సరికి సదానందం కనబడకపోవడంతో పరిసర ప్రాంతంలో చూడగా వాళ్ళ ఇంటి దగ్గర ఉన్న బావి దూలానికి చీరను కట్టి మెడకు చీరను కట్టుకుని బావిలో దూకి ఆత్మహత్య చేసుకుని చనిపోయి ఉన్నాడు. సదానందం గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడని, ఆ కారణంగానే ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి భార్య పెండెం అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

## కోటగుళ్లలో చెల్పూర్ సొసైటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి పూజలు



**గణపురంఏప్రిల్ , 17(ప్రజాజ్యోతి):**
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో చెల్పూర్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ గండ్ర సత్యనారాయణరెడ్డి గురువారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి అర్చకులు నాగరాజు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి



**గణపురం ఏప్రిల్ , 17(ప్రజాజ్యోతి):**
మండలంలోని నగరంపల్లి గ్రామానికి చెందిన రాస మల్ల మంజుల (50) ఎంజీఎంలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం గత శుక్రవారం రాత్రి మంజుల క్రిమిసంహారకమందు సేవించగా అది గమనించిన కుటుంబ సభ్యులు మొదట ములుగు ఏరియా ఆసుపత్రి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు గత ఐదు రోజులుగా చికిత్స పొందుతూ గురువారం మంజుల మృతి చెందింది. భర్త వెంకటస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గణపురం ఎస్ఐ రేఖ అశోక్ తెలిపారు. మృతురాలికి కూతురు కుమారుడు ఉన్నారు.

## ఏప్రిల్ 27న చలో వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిరండి

### -మాజీ మంత్రి సత్యవతి రాథోడ్



**బయ్యారం, ఏప్రిల్, 17(ప్రజాజ్యోతి):**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతు తమ అభిమాన నాయకుడు కేసీఆర్ వస్తున్నాడని,కేసీఆర్ ని చూడడం కోసం,కేసీఆర్ మాట్లాడితే వినడం కోసం, ప్రజలు కోరుకున్న పాలన అందించి, స్వరాష్ట్రాన్ని తీసుకొచ్చి, పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నిలిపిన చరిత్ర కేసీఆర్ దని,వరంగల్ సభలో పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేయనున్నారని,రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అడ్రెస్ గల్లంతు కాబోతుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరిచి,అభివృద్ధి పై దృష్టి పెట్టకుండా ఈ ప్రభుత్వ తీరు మారాలని,సమస్యలపై దృష్టి పెట్టకుండా ప్రశ్నించిన ప్రజలకు సమాధానం చెప్పలేని స్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందని , మహబూబాబాద్ జిల్లా లో ఉన్న బి ఆర్ ఎస్ నాయకులు సమిష్టిగా ముందుకు వెళుతూ కార్య కర్తల్లో నూతన ఉత్సహాన్ని నింపుతు న్నారని మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల నుండి ప్రజలు తరలి వచ్చి ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను జయప్రదం చేయగలరని ప్రజలను మాజీ మంత్రి కోరారు. పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు మహబూబాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ అంగోత్ బిందు, శ్రీకాంత్,శోభన్,శ్రీను,రాజేష్, బావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్



**టేకుమట్ల ఏప్రిల్ 17 ప్రజాజ్యోతి న్యూస్**
మండలంలోని రాఘవరెడ్డిపేట 1,2 సెంటర్లో,అలాగే సుబ్బక్కపల్లి అంగన్వాడి సెంటర్లో అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ సరోజ ముఖ్య అతిథులుగా హాజరై అన్న ప్రసన్న, అక్షరాభ్యాసం నిర్వహించారు. సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ మాట్లాడుతూ వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి వివరించారు. 1000 రోజుల శిశువు గర్భంలో రూపం దాల్చిన నుండి డెలివరీ అయిన తర్వాత బిడ్డకు రెండు సంవత్సరాల వయసు వచ్చేవరకు పోషకాహారం అవసరమని గర్భిణీలకు, బాలింతలకు తెలిపారు. ఆకుకూరలు, కూరగాయలు, పప్పులు, చిరుధాన్యాలు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాహారాలు ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలని అన్నారు. గర్భిణి, బాలింతలు రోజుకు ఒక పూట చిరుధాన్యాలతో తయారుచేసిన ఆహార పదార్థాలు తినడం అలవాటు చేసుకోవాలని అన్నారు. జింకు ఫుడ్, ఫాస్ట్ ఫుడ్,కూల్ డ్రింక్స్ లాంటివి తీసుకోవద్దని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీఎస్ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పద్మ,యుపిఎస్ పాఠశాల ఉపాధ్యాయులు హరికృష్ణ,అంగన్వాడి టీచర్స్ టీ. వనమాల, డి. నిర్మల,ఆర్. స్వప్న ఆయాలు వినోద,సౌందర్య, శ్రీమతి గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**డోర్నకల్ ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి)**
ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల కోసం వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, తెలంగాణ ఉద్యమకారుల మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల రామారావు, డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన హామీలైన 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ. 25,000 పెన్షన్ వెంటనే అమలు చేయాలని కోరుతూ, టప్ ఆధ్వర్యంలో ఏప్రిల్-21న సికింద్రాబాద్ లో నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ సమావేశం విజయవంతం చేయాలని కోరుతూ, టప్ రాష్ట్ర శాఖ చేపట్టిన బస్సు చైతన్య యాత్ర ఆదివారం నగరానికి చేరింది. ఈసందర్భంగా డోర్నకల్ తెలంగాణ వీరుల స్థూపం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాల రూపంలో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్న పట్టించుకోవటం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలపై ఉద్యమకారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తెచ్చే క్రమంలోనే వచ్చే నెల 21న తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అనంతరం గోడప్రతులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చంద్రగిరి కృష్ణమూర్తి ,జిల్లా మైనార్టీ కన్వీనర్ ఎండి అస్గర్, మండల ప్రెసిడెంట్ అజ్మీర పర్ష నాయక్, టౌన్ ప్రెసిడెంట్ మామిడి నాగరాజు ,పట్టణ మైనార్టీ అధ్యక్షుడు మున్నా, గుంటి కొమురెల్లి, మేకపోతుల వెంకన్న, మండల కార్యదర్శి గాజుల సురేష్, కోదాటి వెంకన్న, మాతంగి అనిల్, అజ్మీర వీరన్న, కుంభం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




## ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ కార్యక్రమం



**చిట్యాల( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 17**
అయుష్మాన్ ఆరోగ్య మందిర్ , పీహెచ్సీ ఓడితల చిట్యాల సబ్ సెంటర్ పరిధిలో డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలోని నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణి స్త్రీలను సేవలందించేందుకు డెలివరీ. పిల్లలకు టీకాలు సేవలు మరియు కుటుంబ నియంత్రణ పై అవగాహనకిషోర బాలికల ఎదుగుదల గురించి 30 సంవత్సరాల పై బడిన వారికి బీపీ షుగర్ క్యాన్సర్ . టీబీ. హెచ్ఐవి. వయసు పైబడిన వృద్ధులు అనారోగ్యానికి గురి కాకుండా. పుట్టిన నుండి చనిపోయేంతవరకు వారికి సేవలు అందించేందుకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు డాక్టర్ మౌనిక తెలిపారు . డాక్టర్లు శ్రీదేవి సందీప్ ఆశా రాకేష్. బాలకృష్ణ. జిల్లా నాణ్యత నిర్వహణ బృందం సభ్యులు చిరంజీవి, మధుబాబు, శరత్. హెచ్ ఈ ఓ సంజీవరెడ్డి. సూపర్వైజర్ విజిత గ్లోరీ. హెల్త్ అసిస్టెంట్ సుదీర్. ఏఎన్ఎంలు సుమలత. జయలత. ఫార్మసిస్ట నర్మద. స్టాఫ్ నర్స్ వనిత. ల్యాబ్ టెక్నీషియన్ రాజయ్య. డిఈవో వెంకటేష్ గౌడ్. జమా లుదీన్. ఆశాలు సునీత. లక్ష్మి. విజయ విశాల. మానస కృష్ణవేణి సరోజన కమల. సునీత. పాల్గొన్నారు.

# వారం రోజులపాటు ప్రత్యేక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం

**-హెచ్ఓ అప్పయ్య**

**హసన్ పర్తి, ఏప్రిల్17 (ప్రజాజ్యోతి):**

ఈనెల 21 నుండి 28 వరకు వారం రోజులపాటు ప్రత్యేక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం హనుమకొండ డిఎం హెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య తెలియజేశారు. దీనికి సంబంధించి ఈరోజు హసన్ పర్తి లో జిల్లాలోని వైద్యాధికారులకు సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా ఇమినైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్ మరియు %జెనూ% సర్వేలెన్స్ వైద్యాధికారి డాక్టర్ అతుల్. ఈ శిక్షణ కార్యక్రమమును నిర్వహించడం జరిగింది. అర్హత కలిగిన ప్రతి శిశువుకు,గర్భిణీ స్త్రీ కి షెడ్యూల్ ప్రకారం అన్ని రకములైనటువంటి టీకాలు ఇవ్వడం ఈ ప్రత్యేక ఇమయునైజేషన్ క్యాంపెయిన్ ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. ప్రతి బుధవారం మరియు శనివారం వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నప్పటికీ కొన్ని చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు అలాగే మైగ్రేషన్ వంటి కారణాలవల్ల కొందరికి టీకాలు మిస్ అవుతున్నాయని అలాంటి వారందరినీ గుర్తించి తగిన యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని కోరారు. జిల్లా ఇమునైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్ మరియు డాక్టర్ అతుల్ వ్యాధి నిరోధక టీకాల షెడ్యూల్ ,వ్యాక్సిన్ భద్రపరిచే విధానం, యాక్షన్ ప్లాన్ తదితర అంశములపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ 21 నుండి 28, మే నెలలో 21 నుండి 28 వరకు జూన్ నెలలో 23 నుండి 30వరకు



నిర్వహించబడుతుందని ఆయన తెలియజేశారు. టీకాలు ఇచ్చిన వారందరి వివరాలను యువిన్ పోర్టల్ లో నమోదు చేయాలన్నారు. ఈ శిక్షణలో వైద్యాధికారులు ,సూపర్వైజర్లు, విసి సీఎం శిరీష ,కంప్యూటర్ సునీల్ జయంతి పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ ల జీతాలు చెల్లించి, ఎన్నికల మేనిఫెస్టో హామీ నెరవేర్చాలి..

**-మండల అధ్యక్షుడు వేల్పుల సారంగం**

**-ఎంపిడీవోకు వినతి పత్రం**



**దామెర, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):** ఫీల్డ్ అసిస్టెంట్ ల జీతాలు చెల్లించి, ఎన్నికల మేనిఫెస్టో హామీ నెరవేర్చాలని ఫీల్డ్ అసిస్టెంట్ ల మండల అధ్యక్షుడు వేల్పుల సారంగం డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల జీతాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈ మేరకు దామెర మండల కేంద్రంలో ఎంపీడీవో గుమ్మడి కల్పనకు తమ వినతి పత్రం అందజేశారు. అధ్యక్షుడు వేల్పుల సారంగా మాట్లాడుతూ.. ఈజీఎస్ పథకంలో విధులు నిర్వర్తిస్తూ వివర్తిస్తున్న తమకు గత మూడు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఉద్యోగ భద్రత వంటి తమ న్యాయమైన డిమాండ్లకు పరిష్కారం లభించడం లేదని ఆరోపించారు. ఫీల్డ్ అసిస్టెంట్ ల కోసం ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను సత్వరమే నెరవేర్చి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని ఆయన కోరారు. లేదంటే తమ కుటుంబాలు వీధిన పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ విధులు నిర్వర్తిస్తూనే దశలవారీగా తమ నిరసన తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు శంకర్, కుమారస్వామి, బిక్షపతి, లింగమూర్తి, శ్రీనివాస్, వసంత, రాజేశ్వరి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఐ రవికుమార్ కు ప్రశంసా పత్రం అందజేసిన జిల్లా ఎస్పీ.

**బయ్యారం, , ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):**



మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన క్రైమ్ రివ్యూ మీటింగ్ ఎస్ పి సుధీర్ రామ్నాథ్ కేకేన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మార్చి 31న జరిగిన సుపారీ మర్డర్ కేసును చెందించిన పోలీస్ ఆఫీసర్లకు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ క్రమంలో గార్ల, బయ్యారం సీఐ రవి కుమార్ కు ఎస్పీ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. సుఫారి మర్డర్ కేసులో అత్యంత చకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకొని రిమాండ్ కు తరలించడం లో ముఖ్య పాత్ర పోషించిన సీఐ రవి కుమార్ నీ మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాధ్ కేకెన్ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు.

# అంగన్వాడీ పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-పోషణా పక్షం లో 1000 రోజుల అవగాహన సదస్సు**

**-హనుమకొండ జిల్లా సంక్షేమ అధికారిణి జయంతి**

**భీమదేవరపల్లి, ఏప్రిల్ 17ప్రజా జ్యోతి.**

గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో పౌష్టికాహార లోపం అధిగమించడమే లక్ష్యంగా పోషణా పక్షం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని హనుమకొండ జిల్లా సంక్షేమ అధికారిని జయంతి అన్నారు. గురువారం మండలంలోని కొత్తకొండలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు, ఆశా వర్కర్లకు పోషణా పక్షం కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డి డబ్ల్యు ఓ జయంతి మాట్లాడుతూ భీమదేవరపల్లి మండల ప్రాజెక్టు పరిధిలో ఈనెల 8న ప్రారంభమైన కార్యక్రమం 22 వరకు కొనసాగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గర్భిణిలకు, బాలింతలకు, చిన్నారులకు అంగన్వాడీ సెంటర్లలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంగన్ వాడీ టీచర్లు సూచించారు. మండలంలోని ముస్తాపూర్ శివారులో గల బి.ఆర్.కె ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో గురువారం పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణీలకు, తల్లులకు పోషణ విలువలు, అదనపు ఆహార విశిష్టత, తల్లిపాల ఆవశ్యకత, రక్తహీనత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తల సేవలు కీలకమన్నారు. ఒక మహిళ గర్భిణి అయినప్పటి నుంచి అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేయించుకుని పౌష్టికాహారం పొందాలన్నారు. చిన్నారులు, కిశోర బాలికలు, గర్భిణీలు, బాలింతలను పౌష్టికాహార లోపం నుంచి విముక్తులను చేయడం ఆరోగ్యవంతులను చేయడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. పిల్లలకు రెండేళ్లు వచ్చేవరకు పౌష్టికాహారం అందించే విధంగా కుటుంబ సభ్యులు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, తల్లులతో ప్రతిజ్ఞ చేయించారు. అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ ఆరోగ్యం ఉండాలంటే అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల తల్లులు, గర్భిణిలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అలాగే పిల్లలు వయస్సు తగ్గట్టుగా ఎదుగతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ సుమలత, డిసిపిఓ ప్రవీణ్ కుమార్, సిడిపిఓ స్వరూప, మెడికల్ ఆఫీసర్లు డా. మౌనిక, డా. నివేదిత, అంగన్వాడి సూపర్వైజర్లు అనిత, సుశీల, శిరీష, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎం లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజా గ్రంథాలయం కు పుస్తకాలు అప్పగించిన సుమతి రెడ్డి ఇంజనీరింగ్ విద్యార్థులు




**భీమదేవరపల్లి ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి**

… ముల్కనూర్ లో నిర్వహిస్తున్న ప్రజా గ్రంథాలయమునకు సుమతి రెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు విద్యార్థుల సౌకర్యార్థం ఇంజనీరింగ్ పుస్తకాలను గురువారం సుమతి రెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ యు బి ఏ విద్యార్థినులు ఇంజనీరింగ్ పోటీ పరీక్షలకి సంబందించిన 100 పుస్తకాలను ముల్కనూర్ ప్రజాగ్రంథాలయం కి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా గ్రంథాలయ ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి లక్ష్మయ్య ,ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ అడ్వైసర్ మూల రాము, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.

# పురుషుల పొదుపు సంఘం సభ్యుడి మృతి.. ఆర్థిక సహాయం అందించిన సభ్యులు



**ఆత్మకూరు, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):**

ఆత్మకూరు మండలంలోని హౌజుబుజుర్గు గ్రామంలో రెండు సంవత్సరాలుగా 300 మందితో పురుషుల పొదుపు సంఘం కొనసాగుతుంది. అట్టి సంఘం సభ్యులైన షేక్ వలి బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. పొదుపు సంఘంలోని సభ్యులకు ఇన్సూరెన్స్ లో భాగంగా పాలకవర్గం మృతదేహాన్ని సందర్శించి దహన సంస్కారాలకు వారి నామినీకి రూ. 5000 లు ఆర్థిక సహాయం అధ్యక్షుల చేతుల మీదుగా అందించడం జరిగింది. నీల రవీందర్, సంఘ పాలకవర్గ సభ్యులు బొడిగె రాంబాబు, సయ్యద్ కరీం, షేకు హుస్సేన్, సయ్యద్ యాకూబ్, నీలం కుమార్ ,మాజీ ఉపాధ్యక్షులు సయ్యద్ వలి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# హైటెక్ వ్యభిచార ముఠా గుట్టు రట్టు



**నర్సంపేట,ఏప్రిల్17,ప్రజాజ్యోతి**

నర్సంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నమ్మదగిన సమాచారం మేరకు నర్సంపేట లోని ఒక ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళను,విటుడులను వరంగల్ టాస్కోఫర్స్ పోలీసులు రైడ్ నిర్వహించి అరెస్టు చేశారు. వివరాల లోకి వెళ్ళగా నర్సంపేట కు చెందిన ఒక మహిళ తన ఇంట్లో ఇతర ప్రాంతాల నుండి మహిళలను రప్పిచ్చి కొంతకాలంగా అత్యంత రహస్యంగా ఎవరికి అనుమానం రాకుండా సులభంగా డబ్బులు సంపాదించాలని వ్యభిచారం చేయిస్తుంది. ఈ క్రమంలో ఈ రోజు కేసనపల్లి విక్రమ్, కొయ్యల రమేష్,కొయ్యల నితిన్, ఇద్దరు మహిళతో ఒప్పందము కుదుర్చుకొని వ్యభిచారం చేస్తుండగా టాస్క్ ఫోర్స్ పోలీసులు రైడ్ చేసి బాధిత మహిళలను కాపాడి, నిర్వాహకురాలు అయిన,గిన్నారపు ఉమ, నర్సంపేటలోని మాధన్నపేట్ రోడ్, ఎదురుగా: సిపిఐ గుడిసెలు, నర్సంపేట ను తదుపరి విచారణ నిమిత్తం నర్సంపేట పోలీసులకు అప్పగించడమైనది. సీజ్ చేసినవి. సెల్ ఫోన్స్. -5, క్యాష్- 2750/-,కండోమ్ పాకెట్స్ -1000,డిస్కావర్ బైక్, హెచ్ఐవి పరీక్ష నిర్ధారణ కిట్స్-29, ఎసిపి, టాస్క్ ఫోర్స్ ఆఫ్ పోలీస్, మధుసూదన్ మాట్లాడుతూ ఎవరైనా ఆర్గనైజ్డ్ గా ఏర్పడి మహిళలతో వ్యభిచారం చేయించినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడునని, ఇదే వృత్తిగా చేసుకొని రూములు తీసుకొని వ్యభిచారం చేస్తూ పదే పదే దొరికిన నిర్వాహకులపై పీడీ చట్టము అమలు చేయబడునని హెచ్చరించినారు. హైటెక్ వ్యభిచార ముఠా గుట్టు రట్టు చేసినందుకు శ్రీధర్, ఇన్స్పెక్టర్ టాస్కోఫర్స్, టీం మెంబెర్స్ ఎస్ఐ,రాజేశ్వరి హెడ్ కానిస్టేబుల్ కృష్ణ,కానిస్టేబుల్స్ రాజు,నరేష్,గణేష్ లను టాస్కోఫర్స్ ఏసిపి మధుసూదన్ అభినందించారు.

## పెగడపల్లి లో పాక్స్ వారి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు

**- ప్రారంభించిన ఎమ్మెల్యే**



**హసన్ పర్తి, ఏప్రిల్-17(ప్రజాజ్యోతి):**
హసన్ పర్తి మండలం పెగడపల్లి గ్రామంలో పాక్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నర్సింహ రెడ్డి, పెగడపల్లి పాక్స్ చైర్మన్ చల్లా గోపాల్ రెడ్డి, హసన్ పర్తి పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ కుమార్ రెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, మాజీ మండల వైస్ ఎంపీపీ బండ రత్నాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరకొండ అనిల్, నన్నబోయిన రవి, రమేష్, శివ, మదన్ గౌడ్, భగత్, కిరణ్, సురేందర్ తో పాటు రైతులు, అధికారులుపాల్గొన్నారు.

## రైతులు అధైర్య పడద్దు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,



**శాయంపేట ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి:**
వడగండ్ల వానతో పంట నష్టం వాటిల్లిన రైతులు ఎవరు కూడా అధైర్య పడద్దని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం రాత్రి కురిసిన వడగండ్ల వానకు మండల కేంద్రంలో పలుచోట్ల పంటలు దెబ్బతిన్నాయి, గురువారం ఎమ్మెల్యే మండల కేంద్రంలో పర్యటించి కోల మల్లయ్య , గాజె చిరంజీవి లకు చెందిన అరటి తోటలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బుధవారం రోజున ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క కి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వినతి పత్రాలను అందించామన్నారు. ఈ విషయమును ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి రైతులకు సహాయం అందేలా చేస్తానని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతులకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, చిట్టి రెడ్డి రాజిరెడ్డి, చంద్ర ప్రకాష్,రఘుపతి రెడ్డి, చల్ల చక్రపాణి, శ్రీనివాసరెడ్డి, రెడ్డి, కృష్ణమూర్తి, రవీందర్, భాస్కర్, చిందం రవి, కట్టయ్య, రవిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా రఘునాథపల్లి మండల ప్రెస్ కమిటీ ఎన్నిక



**రఘునాథపల్లి ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):**
రఘునాథపల్లి మండల ప్రెస్ కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రఘునాథపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా నాసగోని శ్రీనివాస్ గౌడ్. ప్రధాన కార్యదర్శి చిట్యాల స్వామి, కోశాధికారిగా ఇమ్మడిశెట్టి శివరాంలు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం కృషి చేస్తామని అన్నారు. ఈసందర్భంగా వారిని తోటి పాత్రికేయులు శాలువా కప్పి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలి

**టేకుమట్ల ఏప్రిల్ 17 ప్రజాజ్యోతి**
బిఆర్ఎస్ పార్టీ 25 వసంతాల రజతోత్సవ వేడుకల భారీ బహిరంగ సభకు జన సమీకరణ కోసం కార్యకర్తలను సమయత్వం చేస్తూ మండలంలోని రామకృష్ణాపూర్ (టీ)గ్రామం నుండి నుండి వెంకట్రావుపల్లి (బీ)వరకు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ ఏర్పాటు చేయగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి హాజరై కార్యకర్తలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈనెల 27వ తారీఖున బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలోని వెంకట్రావుపల్లి(బి), బోర్నపల్లి, ద్వారకపేట, రాఘవపూర్,వెలిశాల, రామకృష్ణాపూర్ (వి) పంగిడిపల్లి,టేకుమట్ల రామకృష్టాపూర్ (టీ), అంకుషాపూర్, సోమనపల్లి, సుబ్బక్కపల్లె గ్రామాలలో కార్యకర్తల సమావేశంలో గండ్ర వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ గత 25 ఏళ్లుగా తెలంగాణ ప్రజల ఆశయాలకు అంకితమై పనిచేస్తుందని అన్నారు కెసిఆర్ చేసిన పనులే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఅర్ఎస్ పార్టీ అన్ని స్థానాలను కైవసం చేసుకుంటుందని అన్నారు . ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇసుక పేరు చెప్పి పట్టణాలకు ఇసుక ట్రాక్టర్లు ర్యాలీ గా నడుస్తున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవుడు విడ్డురంగా ఉందన్నారు. రైతుల పంట పొలాలు ఎండిపోతున్న పట్టించుకోని ఎమ్మెల్యే, రైతుల కోసం నిర్మించిన చెక్ డ్యామ్ కు బ్యాంబులు పెట్టి పెల్చిన వాళ్లను ఇంత వరకు పట్టుకొకపోవడం సిగ్గుసేటు అని అన్నారు. ఈ నెల 27 న జరిగే బిఅర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ



ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి, మాజీ వైస్ ఎంపీపీ పోతనవేణి ఐలయ్య,ఎంపీటీసీ లు సర్పంచులు బందెల నరేష్,అది రఘు,వెంకటేశ్వర్ రెడ్డి,ఉద్దమారి మహేష్, నల్లబెల్లి రవీందర్, నేరెళ్ల శ్రీనివాస్, కందుల దేవేందర్,దొడ్ల కోటి,లింగారెడ్డి,గువ్వాడి లక్ష్మణ్,సురేష్, ప్రభాకర్ రావు,అరుణ్, కుమార్,రవీందర్, సునీల్, పాల్గొన్నారు.

## మొదటిసారే ముఖ్యమంత్రి అయిన ఎన్టీఆర్ పట్ల మీ వైఖరి ఏంటి




**కొడకండ్ల జనగామ ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి) :**
ఏడుసార్లు ఎమ్మెల్యే అయిన నేను ముఖ్యమంత్రిని కాలేదని మూడుసార్లు ఎమ్మెల్యే అయిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని ఈర్ష పడుతున్న మాజీ మంత్రి దయాకర్ రావు మొదటిసారే ఎమ్మెల్యేగా గెలిచి అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి అయిన ఎన్టీ రామారావు పట్ల మీ వైఖరి ఏమిటో ఒకసారి చెప్పాలని కొడకండ్ల వ్యసాయ మార్కెట్ డైరెక్టర్ దేశగాని నాగరాజు, పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు మసురం రవీందర్ డిమాండ్ చేశారు. గురువారం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పదవి కావడానికి అర్హతలు కావాలి కానీ సీనియారిటీ కాదని తెలుసుకోవాలని ఈ సందర్భంగా దయాకర్ రావుకు మేము విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. గత రెండు రోజుల క్రితం పాలకుర్తి సీఐ పై దయాకర్ రావు చేసిన విమర్శలు సిగ్గుచేటని ఈ సందర్భంగా విమర్శించారు. గతంలో పోలీసుల సహకారంతో ఎన్నికల్లో గెలిచి ఇప్పుడు వారి పైనే నిందలు వేయడం సిగ్గుచేటని అన్నారు. ముందు సర్కిల్ ఇన్స్పెక్టర్, వెనుక సబ్ ఇన్స్పెక్టర్ లేకుండా దయాకర్ రావు అడుగు తీసి బయట పెట్టలేని పరిస్థితిలో ఈరోజు ఉన్నారని అయినప్పటికీ సర్కిల్ ఇన్స్పెక్టర్ పై నిందారోపణలు చేయడం సిగ్గుచేటని అన్నారు. ముఖ్యమంత్రి కావాలి అంటే జాతీయ పార్టీలో ఉంటే ఆ పార్టీకి సేవ చేసిన సేవలను దృష్టిలో ఉంచుకొని అధిష్టానం పార్టీ లేజిస్ట్రేచర్ ముఖ్యమంత్రి ని ఎన్నుకునే అవకాశం ఉంటుందని. కానీ మీరు నాడు తెలుగుదేశం ప్రాంతీయ పార్టీలో, నేడు బిఆర్ఎస్ ప్రాంతీయ పార్టీలో ఉన్నారని, మీరు ముఖ్యమంత్రి అయ్యేందుకు అవకాశం లేదని అన్నారు. ఎందుకంటే నాడు ఎన్టీ రామారావు పెట్టిన పార్టీలో ఆయనే ముఖ్యమంత్రి అయ్యారని, కెసిఆర్ పెట్టిన పార్టీలో కెసిఆరే ముఖ్యమంత్రి అయ్యారని ఎవరు స్థాపించిన పార్టీలో వాళ్లే ముఖ్యమంత్రి అవుతున్నారని ప్రాంతీయ పార్టీల దుస్థితి మీకు తెలియనిది కాదని, జాతీయ పార్టీలో మాత్రమే ముఖ్యమంత్రి కాగలుగుతారని అన్నారు. మంత్రిగా మీరు మీకు ఉన్న అర్హతలు ఏమీ లేవని ఆనాడు చంద్రబాబు నాయుడు మిమ్మల్ని గుర్తించలేదని, అనంతరం మీకు ఏ అర్హతలు లేకపోయినప్పటికీ మాజీ సీఎం కెసిఆర్ మీరు టిడిపిని విలీనం చేసినందుకు మంత్రి పదవి ఇచ్చారని, అప్పటికే సంతోష పడాల్సింది పోయి ముఖ్యమంత్రి పదవిపైనే గురి పెట్టారని ఇది అత్యాశ అని మీరు గుర్తించండని అన్నారు. దయాకర్ రావు ముప్పై మంది అభ్యర్థులను మారుస్తే ప్రభుత్వం బీఆర్ఎస్ దే అంటున్నారని ఆ మార్పులో మొదటి వ్యక్తి మీరే కానీ మీరు డబ్బులు వెదజల్లి గెలువాలని చేసిన ప్రయత్నానికి ప్రజలు తగిన తీర్పునిచ్చారు అది గమనించండని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తప్పుడు విమర్శలు చేస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే దర్శనమిస్తాయని గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గిరగాణి క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లపై అవినీతికి పాల్పడితే పార్టీ నుండి తొలగిస్తాం,

**-ఎమ్మెల్యే జిఎస్సార్,**

**శాయంపేట ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి :**
ఇందిరమ్మ ఇండ్లపై కాంగ్రెస్ నాయకులు అవినీతికి పాల్పడితే పార్టీ నుండి తొలగిస్తామని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు . గురువారం మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఎస్ వి కే కే ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల కమిటీల సమావేశానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ కమిటీ సభ్యులు నిరుపేదలను గుర్తించి చిన్న గ్రామం అయితే పది మందిని పెద్ద గ్రామం అయితే 15 మంది సభ్యుల పేర్లను తీసుకొని వారి యొక్క లిస్టును ఇవ్వాలన్నారు. లబ్ధిదారుడికి స్థలం ఉండి ఇందిరమ్మ ఇల్లు కట్టుకోలేని స్థితిలో ఉన్నా వారికి కార్యకర్తలే తోడై ఇండ్లు నిర్మించాలన్నారు. రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల విషయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా మనవాళ్లే కాకుండా బయట వ్యక్తులను కూడా సెలక్షన్ చేసి లిస్ట్ ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు జాబు మేళాలు పెట్టి యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తున్నామన్నారు. ఈనెల 27న భూపాలపల్లి లో జరిగే జాబ్ మేళాకు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యోగాలు పొందాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో లేకున్నా కూడా ప్రజలకు సన్నబియ్యం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. లబ్ధిదారుల విషయంలో ఎవరైనా అవినీతికి పాల్పడినట్టు నా యొక్క దృష్టికి వస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ చంద్ర ప్రకాష్, చిట్టి రెడ్డి రాజిరెడ్డి,చల్ల చక్రపాణి, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్,కృష్ణమూర్తి, చిందం రవి,ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రజతోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**-పెద్ది స్వప్నసుదర్శన్ రెడ్డి**



**నెక్కొండ ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):**
వరంగల్ జిల్లా నెక్కొండ మండల భారత రాష్ట్ర సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రజతోత్సవ సభ సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్నసుదర్శన్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27న ఎల్కతుర్తి లో జరగబోయే భారత రాష్ట్ర సమితి రజతోత్సవ భారీ బహిరంగ సభకు నెక్కొండ మండలం నుండి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు వేలాదిగా తరలి రావాలని వారు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో నెక్కొండ పట్టణ మరియు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ను తరలిస్తే మంత్రి పొన్నం ప్రభాకర్ ను మండలం లో అడుగుపెట్టనివ్వం

**శ్రీరామోజు శ్రీనివాస్ బీజేపీ మండల అధ్యక్షులు**

**భీమదేవరపల్లి ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి...**

ముల్కనూర్ అంబేద్కర్ను తరలిస్తే మంత్రి పొన్నం ప్రభాకర్ను మండలంలో అడుగు పెట్టనివ్వమని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ అన్నారు. ముల్కనూర్ లో అంబేద్కర్ జంక్షన్ ఎల్కతుర్తి లాగ నిర్మించండి. లేకపోతే మంత్రి పొన్నం ప్రభాకర్ ను అడ్డుకుంటాం అన్నారు. పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ బీజేపీ సిద్ధిపేట్ జిల్లా కౌన్సిల్ మెంబర్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ముల్కనూర్ అంబేద్కర్ ముందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పృథ్వీరాజ్ మాట్లాడుతూ ప్రాంతేతరులు పాలిస్తే అభివృద్ధి అడుగంటుతుంది ప్రజలకు అర్థమయిపోయింది. ముల్కనూర్ అంబేద్కర్ జంక్షన్ చేస్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ గతంలో అనేకసార్లు హామీ ఇవ్వడం జరిగింది. నిన్న జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో కలెక్టర్ కూడా పాల్గొనడం జరిగింది. ఎన్ హెచ్ సంబంధించిన సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ స్టాచ్యును పక్కన పెట్టించండి అని చెప్పి హనుమకొండకు తిరుగు ప్రయాణం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ జంక్షన్ చేయాలని హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం చేసినారు . ఒకే నియోజకవర్గంలో ఉన్న ఎల్కతుర్తి మండలం లో వరంగల్ కూడా నుండి కోటి రూపాయలతో సుందరంగా చేస్తున్నారు. ముల్కనూర్



అంబేద్కర్ ను కోటి రూపాయలు ఎందుకు కేటాయించక పోతున్నారు అని భీమదేవరపల్లి మండలం ఏం పాపం చేసిందని భీమదేవరపల్లి మండల ప్రజలు. దళిత సంఘాలు వివిధ సంఘ నాయకులు రాజకీయ పార్టీ నాయకులు ఆందోళన చెందుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్. సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, బైరీ సదానందం. బొజ్జపురి పృథ్వీరాజ్. అలుగు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సభాస్థలని పరిశీలించిన ఎమ్మెల్సీ పోచంపల్లి

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 17, ప్రజా జ్యోతి.**

ఈ నెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సభాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి. ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని సభను విజయవంతం చేయాలని అన్నారు.



## చత్రపతి శివాజీ విగ్రహ కమిటీ ఎన్నిక

**-అధ్యక్షుడుగా కన్నెబోయిన ఐలయ్య**



**భూపాలపల్లి బ్యూరో ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) :**

మహాదేవపూర్ మండల కేంద్రంలో చత్రపతి శివాజి విగ్రహ కమిటీని గురువారం రోజున వివిధ కుల సంఘ నాయకుల ఆధ్వర్యంలో కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో అధ్యక్షులుగా కన్నెబోయిన ఐలయ్య యాదవ్, ఉపాధ్యక్షులు తైనేని రమేష్, ఆన్కారి అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి నాగుల సాయికుమార్, కోశాధికారి వెంకటేశ్వర స్వామి, విజయగిరి దేవేందర్, సహకార దర్శి నస్పూరి సాయి కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా కోరిశెట్టి పవన్, దాగం గణేష్ కుమార్, చీలం అనిల్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కన్నబోయిన ఐలయ్య మాట్లాడుతూ చత్రపతి శివాజీ విగ్రహం మహాదేవపూర్ మండలం లో నెలకొల్పడం మన అందరి బాధ్యత అని నా ఎన్నికకు సహకరించిన మీ అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఇదే క్రమంలో అతి త్వరలోనే మండల కేంద్రంలో చత్రపతి శివాజీ విగ్రహం నెలకొల్పి మహ వీరున్ని ఎల్లవేళలా గౌరవించుకోవడానికి మనందరం కలిసికట్టుగా పనిచేయాలని కోరారు.

# పంట నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలి, బీజేపీ,



**శాయంపేట ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి :**

మంగళవారం రాత్రి కురిసిన వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని బిజెపి పార్టీ డిమాండ్ చేసింది. మంగళవారం కురిసిన అకాల వర్షాలు, గాలివానల కారణంగా పంట నష్టం జరగడంతో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో నష్టం వాటిల్లిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడగండ్ల వానతో రైతులు తీవ్ర నష్టానికి గురయ్యారాని వరి, మొక్కజొన్న, అరటి, వంటి పంటలు నేలకూలి, నాశనమయ్యాయి. ఈ కారణంగా గ్రామాల్లో రైతులు అప్పుల బారిన పడే ప్రమాదంలో ఉన్నదని రైతుల పరిస్థితి చూస్తే హృదయాన్ని కలచివేస్తోంది అన్నారు. కొన్ని కుటుంబాల్లో పంటపై పెట్టుబడి పెట్టిన మొత్తాన్ని తిరిగి పొందే అవకాశం లేకుండా పోయింది అన్నారు. చాలామంది రైతులు అప్పులు చేసి సాగు చేసిన పంటలు కోత కోయక ముందే నాశనం కావడంతో కన్నీటి పర్యంతరం అయ్యారని అన్నారు. అనంతరం రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ రాయరాకుల మొగిలి మాట్లాడుతూ గాలివాన బీభత్సంతో నోటికాడికి అందిన అన్నం మెతుకులు నేలరాలిన విధంగా పంట నాశనం అయ్యిందని పెట్టుబడి సాగుకు వడ్డీకి అప్పులు చేసి పంటను ఆరుగాలంకష్టించి చేతికందే సమయానికి ఇలా ప్రకృతి వైపరీత్యము వలన పంట మొత్తం నేలమట్టం కావడం చాలా దురదృష్టకరమని దీనిపై వెంటనే స్పందించి అధికారులు ప్రభుత్వం రైతులకు తగు న్యాయం చేయాలని ఈ దారుణ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని భారతీయ జనతా పార్టీ తరఫున కొన్ని డిమాండ్లు చేశారు. వెంటనే నష్టం అంచనా వేయడానికి అధికారులను పంపించాలి అన్నారు. ప్రభుత్వం వెంటనే నష్టపరిహారాన్ని ప్రకటించాలినష్టపరిహారం మంజూరులో పారదర్శకత ఉండాలి,కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజనను ఈ ఆసంగి పంటకాలానికి కూడా అమలు చెయ్యాలి రైతులసమస్యలను పట్టించుకోకపోతే, బీజేపీ రైతుల తరఫున పోరాటానికి సిద్ధంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, బిజెపినాయకులు, మేకల సుమన్ కోమటి రాజశేఖర్, రైతులు, కోలా మల్లయ్య, కోలా కిషన్, అనుమాండ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సోనియా, రాహుల్ గాంధీ లపై పెట్టిన అక్రమ కేసులను తొలగించాలి



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి,ఏప్రిల్ 17.**

గురువారం సాయంత్రం భూపాలపల్లి పట్టణం కేంద్రంలో పట్టణం అధ్యక్షుల ఆధ్వర్యంలో నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై కేసు నమోదుకు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరైనారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసులో రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తప్పుడు కేసు నమోదు చేసినట్టు ఎమ్మెల్యే జీఎస్సార్ ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల అమలు, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదంతో కాంగ్రెస్, రాహుల్‌గాంధీకి వచ్చిన ప్రజాదరణ చూసి తట్టుకోలేకే ఈడీ చార్జిషీట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ పేర్లను మోదీ ప్రభుత్వం నమోదు చేయించి డైవర్షన్ పాలిట్రిక్స్‌కు పాల్పడుతోందని విమర్శించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌గాంధీల పేర్లను ఈడీ చార్జిషీట్‌లో నమోదు చేయడాన్ని నిరసిస్తూ మోదీకి వ్యతిరేకంగా నేతలు నినాదాలు చేశారు. బీజేపీ ఎన్ని కేసులు పెట్టినా తమ పోరాటం ఆగదని, కేంద్రంలో బీజేపీని గద్దెదించే వరకు రాహుల్ పోరాడుతూనే ఉంటారన్నారు. బీజేపీ కేసులకు కాంగ్రెస్ భయపడదని చెప్పారు. సోనియా, రాహుల్ గాంధీల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ నేతలు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ లో కోల్పోతున్న షెడ్యూల్ కులాల భూమి

**- దానికి బదులుగా ఎంపీడీవో ఆధీనంలో ఉన్న భూమిని కేటాయించాలి**

**- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్**



**భూపాలపల్లి బ్యూరో ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)**

మహాదేవపూర్ మండల కేంద్రంలో గత 30 సంవత్సరాల క్రితం కేటాయించిన షెడ్యూల్ కులాల కోసం షెడ్యూల్ కులాల అభివృద్ధి కోసం కేటాయించిన ఐదు గుంటల భూమిలో సుమారు రెండు గుంటలు కోల్పోతున్న సందర్భంలో ప్రభుత్వం అంబేద్కర్ భవన్ ప్రక్కన ఎంపీడీవో ఆధీనంలో ఉన్న భూమిని కేటాయించి అందులో గ్రంధాలయం ఏర్పాటు చెయ్యాలని ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్, జన సేన పార్టీ మంథని నియోజకవర్గ నాయకులు కాల్వ రాజశేఖర్, ఎమ్మార్పీఎస్ యువజన విభాగం అధ్యక్షులు మంథని రవితేజ, టౌన్ ప్రెసిడెంట్ చింతకుంట్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా ప్రపంచ హీమో ఫీలియ దినోత్సవం

**గాయాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ అల్లూరి అనూష**

**గణపురంఏప్రిల్ , 17(ప్రజాజ్యోతి):**

ప్రతి ఒక్కరూ గాయాల పట్ల అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవాలని గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ అల్లూరి అనూష అన్నారు. గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ప్రపంచ హీమో ఫీలియ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వైద్యురాలు డాక్టర్ అల్లూరి అనూష ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఇది రక్తం లో ఉండే ఫ్యాక్టర్ 8 ,9 లోపం కారణంగా వస్తుందని. ఆనువంశికంగా కూడా వస్తుందని అన్నారు. ఈ లక్షణాలు..జాయింట్ లో రక్త స్రావం, కండరాల నొప్పులు, వాపు ఉంటుందని క్రమం తప్పకుండా పరీక్షలు చేసుకోవడంతో పాటు చిన్న దెబ్బల కు, గాయాలు నిర్లక్ష్యం చేయకుండా చికిత్స తీసుకుంటూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజేశ్వరి హెల్త్ అసిస్టెంట్ వేణు ఏ ఎన్.ఎం లు వినోద, ఆశా వర్కర్లు గీతా, సుమలత సిబ్బంది పాల్గొన్నారు.

## భూభారతి చట్టంపై అవగాహన సదస్సు




ఐనవోలు ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):
ఐనవోలు మండల కేంద్రము లోని మల్లికార్జున ఫంక్షన్ హాల్ నందు ఐనవోలు మండల రైతులకు భూ భారతి చట్టం పై నిర్వహించే అవగాహన సదస్సు కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఐనవోలు తహసిల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్ కార్యాలయ భవనాలకు ప్రారంభోత్సవం త్వరలో చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆస్తులు, ప్రభుత్వ భూములు కాపాడుకునే బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలందరిపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా తప్పనిసరిగా న్యాయం జరుగుతుందన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో ఇంచార్జ్ రఘుపతి రెడ్డి, ఆర్డీవో రమేష్ రాథోడ్, మండల్ స్పెషల్ ఆఫీసర్, మండల వ్యవసాయ అధికారి సునీల్ కుమార్, ఎమ్మార్వో విక్రమ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి , హసన్పర్తి పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి, మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్, మండల మహిళ అధ్యక్షురాలు ఎలిషా, ఇతర అధికారులతో పాటు గ్రామాల రైతులు, ప్రజలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు....

## కలెక్టర్ ను కలిసిన దళిత సంఘ నాయకులు



భీమదేవరపల్లి ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి
హనుమకొండ జిల్లా కలెక్టర్ ను కలిసి అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించవద్దని వినతిపత్రం అందజేసిన దళిత సంఘం నేతలు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో దళిత సంఘ నాయకులు హనుమకొండ కలెక్టర్ కి ముల్కనూర్ అంబేద్కర్ కూడలిని జంక్షన్ చేయాలనివినతి పత్రం అందజేశారు. ఎల్కతుర్తి లోని అంబేద్కర్ కూడలి మాదిరిగా ముల్కనూర్ అంబేద్కర్ జంక్షన్ చేయాలని నాయకులు ప్రజా సంఘ నాయకులు ముల్కనూరు అంబేద్కర్ కూడలిని జంక్షన్ చేయాలని తెలంగాణ అమరుల స్తూపాన్ని అదే స్థానంలో ఉంచాలని హన్మకొండ జిల్లా కలెక్టర్, ఆర్డీవో ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది జరిగినది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ ,అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్ ,అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం ,జేఏసీ చైర్మన్ ధ్యగల సారయ్య ,కవ్వ లక్ష్మారెడ్డి ,జెఎసి హుస్నాబాద్ నియోజకవర్గ చైర్మన్ వెంకటస్వామి ,ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి హుస్నాబాద్ మాజీ సర్పంచ్ మంగ రామచంద్రం,అంబేద్కర్ సంఘ నాయకులు మాడుగుల ఈశ్వరయ్య, బీసీ సంఘ నాయకులు వేముల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్ల పల్లిలో బిజెపిలో చేరికలు..

-పార్టీలోకి ఆహ్వానించిన డా.కాళి ప్రసాద్



పరకాల, ఏప్రిల్ , 17 (ప్రజాజ్యోతి):
పరకాల నియోజకవర్గం నడికూడ మండలంలోని వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన యువకులు వివిధ పార్టీల నుండి గురువారం బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారు కన్నబోయిన కుమార్, మందోటి తిరుపతి, పక్క తిరుపతి, మందోటి పవన్, మందోటి రాజు, గాజుల వెంకటేష్, మందోటి సాయి, పెండ్యాల నాగరాజు, పక్క రాజు, గంట అజయ్, కదారి తిరుపతి, మహమ్మద్ హమీద్, పొన్నల శివ తదితరులు పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు ఆకుల రాజు నవీన్, మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్,మండల ఉపాధ్యక్షులు జాల ఇంద్రసేనారెడ్డి, మోతె మధుసూదన్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శులు గోనెల కోటేశ్వర్, దండు సురేష్, వెంకటేశ్వర పల్లి గ్రామ శక్తి కేంద్ర ఇంచార్జ్ జగన్ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్, బీజేవైఎం మండల అధ్యక్షులు సుధీర్, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ ప్రవీణ్, సీనియర్ నాయకులు సల్పుల సురేష్, దేవేందర్ రెడ్డి, కుమారస్వామి, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

-కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించిన దాస్యం వినయ్ భాస్కర్





హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్, 17(ప్రజాజ్యోతి):
భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ మహాసభ నేపథ్యంలో 5వ డివిజన్ దాసరి వాడలో బుధవారం రాత్రి రోజున కార్యకర్తలతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. మొదట పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం డివిజన్ అధ్యక్షులు బొల్లిపెల్లి పున్నంచందర్ ఆధ్వర్యంలో మహాసభ గురించి ర్యాలీగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ కోసం తెగించి కొట్లాడిన పార్టీ నాటి టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ పార్టీ, పోరాడిన వారు గులాబీ సైనికులని అన్నారు. తెలంగాణ కోసం పదవీ త్యాగాలు, కేసులు, పోలీసుల లాఠీ దెబ్బలు తిన్నామని తెలిపారు. అనేక నిర్బంధాలను సైతం ఎదుర్కొన్నామని వివరించారు. 14 ఏండ్ల పాటు తెలంగాణ కోసం ఉద్యమించి స్వరాష్ట్రాన్ని సాధించడం జరిగిందని అన్నారు. సాధించిన తెలంగాణను 10 ఏండ్ల బీఆర్ఎస్, కేసీఆర్ పాలనలో దేశంలో నెంబర్ వన్ గా నిలిపిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని వివరించారు. ఈ నెల 27న ఎల్కతుర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ 25 పండుగ సందర్భంగా బహిరంగ సభను నిర్వహిస్తున్నందున ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షులు పండుగ సాగర్, నాయకులు రమేష్, రాజు, రమేష్ నాయక్, రాము, ప్రభాకర్, క్రిష్ణ, భార్గవ్, సమ్మయ్య, సోమేశ్వర్, అరవింద్, లత, రవళి, మౌనిక, శ్రీలత, రమ, సాయి, సతీష్ రెడ్డి, విశాల్, రవి, వికాస్, వినయ్, కిరణ్, ప్రణయ్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన పాశం సంజీవ రెడ్డి

-ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీ పాల్ రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్, 17(ప్రజాజ్యోతి):
అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని ఈ వృత్తిలో ఉన్న గౌరవం అంకిత భావం మరే వృత్తిలో లేదని ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పింగిలి శ్రీ పాల్ రెడ్డి అన్నారు. భూపాల పల్లి జిల్లా మహా ముత్తారం మండల విద్యాధి కారి మరియు ములుగు పల్లి ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవ రెడ్డి రజిత దేవి పదవీ విరమణ సన్మాన సభ బుధవారం రాత్రి గోపాల్ పూర్ ఆదర్శ కాలనీ లో జరగగా పింగిలి శ్రీ పాల్ రెడ్డి, పి ఆర్ టి యు సంఘ ప్రతినిధులు విచ్చేసి సంజీవ రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ సుమారు 36 ఏళ్లు వివిధ పాఠశాలల్లో పని చేసి ఎంతో మంది విద్యార్థులను భావి భారత పౌరులుగా చేశారని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ ను స్ఫూర్తిగా తీసుకుని ఉత్తమ టీచర్ గా రాణించారని మండల విద్యాధికారిగా ఆయా పాఠశాలల్లో గుణాత్మక విద్య అందేలా కృషి చేసి విద్యా రంగం లో మండలాన్ని ముందంజలో నిలిపారని అన్నారు. వారికి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ అభినందన సమావేశం లో పి ఆర్ టి యు హన్మకొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మండల తిరుపతి రెడ్డి, పలిత శ్రీహరి, మల్హర్ మండల ఎం ఈ వో లక్ష్మణ్ బాబు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పింగిలి విజయ పాల్ రెడ్డి, కామిడి సతీష్ రెడ్డి, వెల్పూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే అశోక్, లెక్కల రవీంద్ర రెడ్డి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పరికి పండ్ల వేణు, బాను ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

-ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలి
-ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటా
-27 న ఛలో వరంగల్ సభను విజయవంతం చేయాలి
-మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



గణపురం ఏప్రిల్ , 17(ప్రజాజ్యోతి):
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైనికుల్లా పనిచేసి తమ సత్తా చాటాలని పార్టీని నమ్ముకొని పనిచేసే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని నిరంతరం అందుబాటులో ఉంటానని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించారు. అనంతరం లక్ష్మారెడ్డి పల్లి లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్ లో జరిగే బహిరంగ సభకు మండలం నుండి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలించిన నాగుర్ల





**హనుమకొండ జిల్లా ప్రతినిధి:**
**ఏప్రిల్ 17, ప్రజా జ్యోతి.**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామంలో ఏప్రిల్ 27న బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభను 169 ఎకరాలలో 10 లక్షల మందితో నిర్వహించబోయేటువంటి సభాస్థలి ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కెసిఆర్ ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టాడని అన్నారు. అమలు కాని హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 15 నెలల కాలంలోనే తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటుందన్నారు. తెలంగాణ ప్రజలు కెసిఆర్ రాకను స్వాగతిస్తున్నారని, కెసిఆర్ రావాలి, కేసీఆర్ కావాలి, కెసిఆర్ వస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ప్రజలంతా కోరుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం పారిశ్రామికంగా, వ్యవసాయ, ఆర్థికంగా, రియల్ ఎస్టేట్ పరంగా అన్ని రంగాల్లో కూడా అభివృద్ధి జరుగుతుందని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ ఏర్పడి 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25 సంవత్సరాల్లోకి అడుగు పెడుతున్నటువంటి సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహించే సభకు అన్ని రకాలుగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి వచ్చేటువంటి కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా డ్రైనేజీ, మెడికల్, వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్స్ అన్ని కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. సభాస్థలిని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు సతీష్ బాబు, అగ్రికల్చర్ మార్కెట్ మాజీ చైర్మన్ చింతం సదానందం, కార్పొరేటర్లు మరుపల్లి రవి, హసన్ పర్తి మండలం అధ్యక్షులు బండి రజనీ కుమార్, జిల్లా నాయకులు జెండా రాజేష్, వివిధ ప్రాంతాల ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులతోపాటు తదితరులు పాల్గొన్నారు.